కడప

• కడప • పులివెందుల • కమలాపురం

మాదకద్రవ్య రహిత సమాజానికి కృషి

వేంపల్లెలో ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

వేంపల్లె, న్యూస్‌టుడే: మాదకద్రవ్య రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ యోగాంజనేయులు పేర్కొన్నారు. వేంపల్లెలో ఎన్‌ఎస్‌ఎస్ కళాశాల యూనిట్, విభిన్న సృచ్ఛంద సేవా సంస్థల సహకారంతో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిపారు. యువత మత్తుకు బానిస కారదన్నారు. ఎన్‌జీవో నాయకులు సుబ్బయ్య, శంకర్, విజయ్‌కుమార్, వీరనరేష్, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త ఓబుల్‌రెడ్డి, పీడీ తేజేంద్ర, అశ్విని పాల్గొన్నారు.

భూ ఆక్రమణలపై పరిశీలన

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: మండలంలోని ఓబులేసుకోనలో జరిగిన భూ ఆక్రమణలపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు కడప ఆర్డీవో వెంకట చలపతి పేర్కొన్నారు. మండలంలో పెన్నపేరూరు రెవెన్యూ గ్రామం ఓబులేసుకోనలో జరిగిన భూ దందాపై ఐటీవల కొంతమంది కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడానికి ఆర్డీవో గురువారం ఇక్కడికి వచ్చారు. తహసీల్దార్లు రమణమ్మ, మండల సర్వేయరు వేణుగోపాల్‌తో చర్చించారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసి పంటలు సాగు చేస్తుంటే ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. వీఆర్వో శ్రీనివాసులు పాల్గొన్నారు.

తహసీల్దార్లు రమణమ్మ, సర్వేయర్ వేణుగోపాల్‌తో మాట్లాడుతున్న ఆర్డీవో వెంకట చలపతి

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM to 1 PM)
కడప : 8008573428, 8688701384
పులివెందుల : 9885311765
కమలాపురం : 8008573475

స్పందనకు స్పందనం

● కడప ఆర్టీసీ బస్టాండు ఆవరణలో వాహనాలు పార్కింగ్ చేసే బోట చెత్తాచెదారం వేయడంతో దుర్వాసన భరించలేకపోతున్నామని 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనిపై అధికారులు స్పందించి చెత్తను తొలగించజేశారు. ● కడప ప్రకాష్‌నగర్‌లోని ఎస్‌బీఐ ఏటీఎం వెనకాల వీధిలో గత వారం రోజుల నుంచి వర్షం నీరు నిల్వ ఉండడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు నీటిని తొలగింపునకు చర్యలు చేపట్టారు. **- న్యూస్‌టుడే, చిన్నచౌకు**

?: కడప నాగార్జున మోడల్ పాఠశాలకు వెళ్లే రోడ్డులో ఆనది కారా స్పీడ్ బ్రేకర్లు చాలా ఎత్తుగా ఉన్నాయి. రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది. **- చల్లపాటి, హౌసింగ్‌బోర్డు కాలనీ, కడప**

✓: స్పీడ్ బ్రేకర్లను పరిశీలించి ఎత్తు తగ్గించే విధంగా ఇంజినీరింగ్ అధికారులకు సూచిస్తాం. **- చంద్రశేఖర్, వైద్యాధికారి, కార్పొరేషన్**

?: కడప చెమ్ముమియాపేటలోని బసవతారక న్యాయ కళాశాల సమీపంలో భూగర్భడ్రైనేజీ లీకై మురుగు రోడ్డుపై పారుతోంది. రాకపోకలకు ఆటంకంగా ఉంది. **- శ్రీనివాసులు, కడప.**

✓: మురుగునీరు లీకేజీ కాకుండా చర్యలు తీసుకుంటాం. **- చంద్రశేఖర్, వైద్యాధికారి - న్యూస్‌టుడే, చిన్నచౌకు**

?: కొత్తమాధవరం పాత గ్రామ సచివాలయం కార్యాలయం వెనుక వీధిలో వర్షం కురిస్తే నీరు నిలిచి రాకపోకలకు ఆటంకం ఏర్పడుతోంది. **- జి.సుబ్బాయయ్య, చేనేత కార్మికుడు, కొత్తమాధవరం**

✓: రహదారిలో వర్షపు నీరు నిల్వకుండా చర్యలు తీసుకొంటాం. సమస్య పరిష్కరిస్తాం. **- సునీల్‌కుమార్, కార్యదర్శి, గ్రామ సచివాలయం - న్యూస్‌టుడే, ఒంటిమిట్ట**

?: అంకేపాలపల్లె బీసీ కాలనీలోని సిమెంటు రోడ్డు ధ్వంసమైంది. పాదచారులు నడవడానికి ఇబ్బందిగా ఉంది. చర్యలు తీసుకోండి. **- నారాయణ, అంకేపాలపల్లె**

✓: సిమెంటు రోడ్డు మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. **- మనోహరరెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ - న్యూస్‌టుడే, లింగాల**

బుగ్గవంకలో పుడుతోంది... నగరమంతా కుడుతోంది!

గుర్రపుడెక్కతో నిండిన దుస్థితి

- న్యూస్‌టుడే, కడప నగరపాలక సంస్థ

బుగ్గవంక... నగరంలో దోమలకు ఆవాస కేంద్రంగా మారింది. పాలకొండల నుంచి వచ్చే స్వచ్ఛమైన జలాలతో ప్రవహించాల్సిన ఈ వంక పాలకులు, అధికార యంత్రాంగం చూపిన నిర్లక్ష్యంతో బురదవంకగా మారింది. నగరవాసులు, బిజినెస్మెన్లు యజమానులు, హోటల్ నిర్వాహకులు, భవన నిర్మాణదారులు వ్యర్థాలను ఇందులో కలుపుతున్నారు. దానికి ఇరువైపులా ఉన్న వీధుల నుంచి ప్రవహించే మురుగునీటిని నగరపాలక అధికారులే నేరుగా వంకలోకి వదిలేస్తున్నారు. దీంతో మొత్తం గుర్రపుడెక్క, ఇతర పిచ్చిమొక్కలు పెరిగాయి. దోమలకు ఇది అనువైన ఆవాస ప్రాంతంగా మారడంతో ఇక్కడి పుట్టి నగరమంతా విస్తరిస్తున్నాయి. దీంతో ప్రజలు వ్యాధుల పాలై ఆసుపత్రుల చుట్టూ తిరిగి వేలకు వేలు ఖర్చు చేయాల్సి వస్తోంది.

ప్రక్షాళన చేయకుండా పిచికారీ ఎందుకు?: బుగ్గవంకను ఏ మాత్రం శుద్ధి చేయకుండా నగరపాలక సంస్థ అట్టహాసంగా డ్రోన్ ద్వారా దోమల నివారణ మందు పిచికారీ మొదలు పెట్టింది. ఇది ఎంతవరకు ఏం ప్రయోజనమో ఆలోచించడం లేదు. వంక పొడవునా మందు చల్లామని అధికారులు చెబుతున్నా దాని వల్ల కేవలం ఒక వారం రోజులు మాత్రమే దోమల వృద్ధిని అడ్డుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇక్కడ మాత్రం దోమల ఉధృతి మాత్రం రోజురోజుకూ పెరుగుతోంది.

దోమల ఉత్పత్తి కేంద్రంగా వాగు

నిష్ప్రయోజనమవుతున్న నిర్మూలనా చర్యలు

ఈ ప్రాంతాలపై అధిక ప్రభావం

ఎర్రముక్కపల్లి, బాలాజీ నగర్, ద్వారకానగర్, రాజీవ్ గాంధీ నగర్, నాగరాజుపేట, రవీంద్రనగర్, మురాదియానగర్, గుర్రాలగడ్డ, మోచంపేట, భవానీ నగర్, మరాఠీ వీధి, మరియాపురం, బ్ట్మెల్లా నగర్, అల్మాస్‌పేట, వక్కులపేట, సాయిపేట ప్రాంతాల్లో దోమల తీవ్రత అధికంగా ఉంది. నగరపాలక సంస్థ, సీటీపారుదల శాఖలు సయోయక్తంగా కార్యదక్షాన్ని ఏర్పాటు చేసి బుగ్గవంకకు శుభ్రం చేయాలి. ఈ కార్యక్రమం తర్వాత దోమల నిర్మూలనా చర్యలు చేపడితే సత్ఫలితాలు వస్తాయని పలువురు పేర్కొంటున్నారు.

వంకలో కలుస్తున్న మురుగునీరు

వ్యర్థాల తొలగింపునకు చర్యలు

బుగ్గవంకలోని వ్యర్థాలను తొలగించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఇక్కడ గుర్రపుడెక్క, ఇతర వ్యర్థాలను నిర్మూలించే ప్రక్రియను నీటిపారుదల శాఖాధికారులతో కలిసి చేపట్టాల్సి ఉంది. ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారి సూచనలతో ప్రణాళిక రూపొందిస్తాం.

- చంద్రశేఖర్, వైద్యాధికారి, నగరపాలక సంస్థ

చంద్రప్రభ వాహనంపై రంగనాథుడు

దర్శనమిస్తున్న రంగనాథస్వామి

పులివెందుల (వేంపల్లె) : పులివెందులలో గురువారం రంగనాథస్వామి చంద్రప్రభ వాహనంపై దేవేరులతో కలిసి భక్తులకు దర్శనమిచ్చారు. నూలుపూజతో భాగంగా అర్చకుడు సోమంపల్లి కృష్ణరాజశర్మ ఆధ్వర్యంలో ఉప అర్చకులు శశిధర్, రాజసింహల పర్యవేక్షణలో అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ఈవో కొట్టే వెంకటరమణ, పాల్గొన్నారు.

PASSPORT LOST
MALAPATI SAI KRISHNA, S/o MALAPATI CHINNA SRIRAMULU that I have Passport bearing No. W0560791, I lost my Passport near Sushanth Motors, Chinnachowk, Kadapa.

పోలీసు శిక్షణ కేంద్రం పరిశీలన

కడప శివారులోని డీటీసీని పరిశీలిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

కడప, నేరవార్తలు : కడప శివారులోని పోలీసు శిక్షణ కేంద్రాన్ని గురువారం జిల్లా పోలీసు అదనపు హర్షవర్ధన్‌రాజు తనిఖీ చేశారు. అక్కడున్న వసతులను పర్యవేక్షించారు. కంప్యూటర్ ల్యాబ్, పరేడ్ మైదానం, జిమ్, తరగతి గదులను పరిశీలించారు. సిబ్బందికి శిక్షణ ఇచ్చే నిపుణుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీఐ వినయ్‌కుమార్‌రెడ్డి, ఎస్సై మరియన్న, సిబ్బంది ఉన్నారు.

వైవీయూలో పోలీసు అవుట్‌పోస్టు ఏర్పాటుకు వినతి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప యోగి వేమన విశ్వవిద్యాలయంలో పోలీసు అవుట్‌పోస్టు రాజాను పునఃప్రారంభించాలని టీఎస్‌ఎస్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేశ్ గురువారం ఎస్పీ హర్షవర్ధన్‌రాజుకు వినతి పత్రం అందజేశారు.

పులివెందులలో పట్టపగలు చోరీ

పులివెందు(వేంపల్లె), న్యూస్‌టుడే: పట్టణంలోని పార్థపల్లి రోడ్డులో నివసిస్తున్న ఫయాయన్న ఇంట్లోకి గురువారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బీరువాలోని అయిదు తులాల బంగారు ఆభరణాలు, రూ.70వేల నగదు తస్కరించారు. తన తల్లిదండ్రులను ఇంట్లో ఉంచి తన భార్యతో కలిసి బుధవారం ఉదయం ఆయన తిరుమలకు వెళ్లారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో దుండగులు ఇంట్లోకి చొరబడి నగదు, ఆభరణాలు అపహరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాల చేస్తున్నారు.

జీవో 85 రద్దు చేయాలని వినతి

జిల్లా,కడప : ప్రభుత్వం జారీ చేసిన జీవో 85ను రద్దు చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం ఆధ్వర్యంలో గురువారం డీఎంహెచ్‌ఓ డాక్టర్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ జీవోతో తమ మూడేళ్ల సర్వీసు వ్యర్థమవుతుందని చెప్పారు. గత రెండు నెలల నుంచి ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

కలుషిత నీటితో అగచాట్లు

కడప శివారులోని పరిదానగర్‌లో కొన్నాళ్లుగా కుళాయిల నుంచి మురుగు నీరు వస్తోంది. అవి వాడకానికి కూడా పనికిరాకుండా ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు. దీంతో తాగునీటితో పాటు, వాడుక నీటిని కొనుక్కోవాల్సి వస్తోందని వారు తెలిపారు. పలువురు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, తమకు మురుగునీటి నుంచి విముక్తి కల్పించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కడప చిన్నచౌకు**

ప్రభుత్వం మారినా పేర్లు మార్చరా?

గత వైకాపా ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు సేవా కేంద్రాలుగా మారుస్తూ ఆదేశాలు జారీ చేసింది. కానీ క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యంతో వాటి పేర్లు మార్చకుండా ఇప్పటికీ ఆర్బీకేలుగా కొనసాగిస్తున్నారు. కమలాపురం మండలంలో 16 ఆర్బీకేలు నిర్మించారు. వాటిలో ఒక్క భవనం పేరు కూడా మార్చకపోవడం గమనార్హం. ఈ విషయాన్ని స్థానిక వ్యవసాయాధికారి సరస్వతి దృష్టికి తీసుకెళ్లగా.. పేర్లు మార్చేందుకు పంచాయతీ కార్యదర్శులకు నిధులు మంజూరు చేసి త్వరలో పేర్లు మారుస్తామన్నారు. **- న్యూస్‌టుడే, కమలాపురం**

పాఠశాలకు మౌలిక సదుపాయాలు

సింహాద్రిపురం, న్యూస్‌టుడే: కేవరగుంటపల్లి జిల్లా పరిషత్తు పాఠశాల వద్ద డాక్టర్ లక్ష్మణస్వామిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు గంగవరం చంద్రమౌళిశ్వరరెడ్డి విద్యార్థులతో కలిసి గురువారం మొక్కలు నాటి సాక్ష్యనీటి పరికరాలను అమర్చారు. సుమారు రూ.1.50లక్షల విలువైన తలుపులు, కుర్చీలు అందించారు. హెచ్‌ఎం లక్ష్మీరమణమ్మ పాల్గొన్నారు.

గోమాతకు నివాళి

వేంపల్లె, న్యూస్‌టుడే : వేంపల్లె గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఆవుల మరణాలకు కారణమని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక రామవేంధ్రపాఠశాలవీధిలో గురువారం ప్లాస్టిక్ వ్యర్థాలు తిని ఆవు మృతి చెందింది. భాజపా వాణిజ్యవిభాగం జిల్లా అధ్యక్షుడు దొంతుసుమన్, గోసంరక్షణప్రతినిధులతో కలిసి ఆయన అక్కడికెళ్లి ఆవుకు నివాళులర్పించారు. ఆనంతరం ఆవు కళేబరాన్ని పాపఘ్నినది సమీపంలో పూడ్చివేశారు. గోసంరక్షణసమితి సభ్యులు పుల్లగూర గోవర్ధన్, జూటూరు సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

తెదేపా నాయకుల సంబరాలు

సిద్ధవటం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పాలనకు వంద రోజులైన సందర్భంగా మండలంలోని భాకరాపేటలో గురువారం తెదేపా నాయకులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మిట్టపల్లెకు చెందిన తెదేపా నేత కాడే చెంచయ్య ఆధ్వర్యంలో తెదేపా రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య, కార్యదర్శి నాగముని రెడ్డి తదితరులు కేకు కోసి పంచిపెట్టారు. రాజశేఖర్, రామ్మోహన్ నాయుడు, చింత్లాల సత్యనారాయణరెడ్డి, మల్లు వెంకటసుబ్బారెడ్డి, పార్థ శ్రీనివాసులు బ్రహ్మయ్య తదితరులున్నారు.

కేకు కోస్తున్న తెదేపా నాయకులు

ఆశాలను బెదిరిస్తున్న అధికారులపై చర్యలకు డిమాండు

మారుతీనగర్ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అనిసీతిపై, అక్రమ ఉద్యోగ నియామకాలపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టాలని, ఆశా కార్యకర్తలను అవమానకరంగా మాట్లాడుతూ, బెదిరింపులకు పాల్పడుతున్న వారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐయ్యూసీ జిల్లా అధ్యక్షుడు గండి వేణుగోపాల్ డిమాండు చేశారు. స్థానిక జిల్లా కార్యాలయంలో గురువారం ఆశాల జిల్లా సమితి సమావేశం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి కల్పన, ఏఐయ్యూసీ సమితి సభ్యులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

స్వదేశీయాన శుభాకాంక్షలు



కొనసాగిన గణనాథుని నిమజ్జనం

సీకేదిన్నె మండలంలో మూలవంకలో

ఒంటిమిట్టలో రజకకాలనీ నుంచి నిమజ్జనానికి బయలుదేరిన గణనాథుడు

కడపలో ఊరేగింపుగా వెళ్తున్న గణపతులు

వేంపల్లెలో నిమజ్జన ఊరేగింపులో యువత ఉత్సాహం

రేపిడవగారోలో బారెడు భృత్యం

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా విశేషపూజలందుకున్న గణనాథుడి నిమజ్జనాలు గురువారం కొనసాగాయి. కడప, కమలాపురం, పులివెందుల నియోజకవర్గాల్లో విగ్రహాలను భారీ ఊరేగింపుతో డప్పుల వాయిస్తూ రంగులు చల్లుకుంటూ తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. చిన్నారుల నృత్యాలతో ఆ ప్రాంతమంతా సందడి నెలకొంది. **- న్యూస్‌టుడే, బృందం**

వినాయకా... మన్నించు

పవిత్రత పురస్కరించుకుని గ్రామాల్లో వాడవాడలా ప్రతిమలను ఏర్పాటు చేశారు. అయిదురోజుల పాటు పూజలు చేసి ఊరేగింపుగా తీసుకెళ్లి సీరున్నదోట నిమజ్జనం చేశారు. వేటూరు గ్రామస్థులకు సమీపంలో సీరునిల్లు లేకపోవడంతో చేమలు చెరువుకు తీసుకొచ్చారు. అక్కడా సీళ్లు లేకపోవడంతో వదిలేశారు. 'సమీపంలో సీరులేదు, వరుణుడు కరుణించలేదు. వినాయక నిన్ను నిమజ్జనం చేయలేకపోతున్నాం. ఎందలో నిలిపివెళుతున్నాం మన్నించు' అంటూ వేడుకున్నారు. **- న్యూస్‌టుడే, వేముల**

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

కడప విద్య, చింతకొమ్మదిన్నె : గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారం పొందిన కొలుబులపల్లె జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి, ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, లక్ష్మీనాస సహచర ఉపాధ్యాయులు గురువారం సత్కరించారు. ఎస్వీయా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంభం బాల గంగిరెడ్డి తదితరులున్నారు.

గణపతి లడ్డూ వేలం

కడప నగరపాలక : కడప నగరం వన్‌టౌన్ కూడలికి సమీపంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలోని లడ్డూ ప్రసాదాన్ని యాదాళ్ల వెంకటాచలం వీధికి చెందిన వస్త్రవ్యాపారి రామన రూ.41,516కు వేలంలో దక్కించుకున్నారు. ఆయన వరుసగా మూడోసారి వేలంపాటలో పాండారు.

రంగస్థల కళాకారులకు తీరని లోటు

వైవీయూ (కడప) : పండలాది నాటకాలకు సంగీత సహకారం అందించిన జి.రామసుబ్బయ్య హార్మోనియం జిల్లా రంగస్థల కళాకారులకు తీరని లోటని జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు మూల మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని రాజీవ్ కల్చరల్ క్లబ్‌లో గురువారం రామసుబ్బయ్య చిత్రపటానికి కళాకారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళా మండలి అధ్యక్షుడు డి.సుధాకర్, కార్యదర్శి బాలసుబయ్య, గంగయ్య, జేమ్స్ బాబు, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధ్య ఈడీకి సన్మానం

కడప చిన్నచౌకు : కడప ఆర్టీసీ జోన్ బాధ్య ఈడీగా వచ్చిన వెంగల్‌రెడ్డిని గురువారం ఆయన కార్యాలయంలో ఎన్‌ఎంయూ రాష్ట్ర నాయకులు ఎన్.వీ.రమణ, శివారెడ్డితో పాటు జోన్‌లో కార్యదర్శి చెన్నారెడ్డి తదితర నాయకులు సన్మానించారు.

బస్సు సర్వీసుల్లేక... అవస్థలు తప్పక

వేంపల్లె, న్యూస్‌టుడే : ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీకి ఆర్టీసీ బస్సు సర్వీసు నిలిపేయడంతో ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రిపుల్‌ఐటీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన 8 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 600 మందికి పైగా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. నిత్యం ఉద్యోగులు పులివెందుల, కడప, ప్రొద్దుటూరు తదితర ప్రాంతాల నుంచి వేంపల్లెకు వచ్చి బస్సులో ట్రిపుల్‌ఐటీకి వెళుతుండేవారు. పులివెందుల డిపోకు చెందిన బస్సు అలవలపాడు మీదుగా ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రిపుల్‌ఐటీకి నడుస్తుండేవి. టికెట్టు ఛార్జీలు తక్కువగా ఉన్నాయనే కారణంతో ఈ ఏడాది పిబ్రవరి నుంచి ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీసును రద్దుచేశారు. దీంతో సెలవులకు ఇళ్లకు వెళ్లి వచ్చే విద్యార్థులు, విధులకు వచ్చే ఉద్యోగులు ఆటోల్లో అధిక రుసుములు చెల్లించి ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. దళాల్లాలుగా నడుస్తున్న బస్సులను ఆర్టీసీ అధికారులు రద్దుచేయడంపై విద్యార్థులు, ఉద్యోగులు ఆసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పులివెందుల ఆర్టీసీ డీఎం రామకృష్ణను వివరణ కోరగా.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే ట్రిపుల్‌ఐటీతోపాటు వేముల మండలంలోని యూసీఐఎల్, పులివెందుల బిర్లా ప్యాబ్రిక్స్ కంపెనీలకు బస్సు సర్వీసులను రద్దుచేశామన్నారు. ట్రిపుల్‌ఐటీకి బస్సు నడపాలంటే ప్రస్తుతం వారు చెల్లించే టికెట్ ఛార్జీని రెట్టింపు చెల్లిస్తేనే నడుపుతామన్నారు.

ట్రిపుల్‌ఐటీకి వెళ్లేందుకు వేంపలెలో వేచి ఉన్న ఉద్యోగులు, విద్యార్థులు

LIC HFL LIC HOUSING FINANCE LTD with you, for you / సాథ్ మేరా సాథ్

ఎలఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
సొయిలినియం, శ్రీ వెంకటరమణ కాంప్లెక్స్ యొక్క ఫస్ట్ ఫ్లోర్, హెచ్.నెం.238 & 239, ఎపీ హౌసింగ్ బోర్డ్, రాజీవ్‌పార్క్ రోడ్డు, కడప-516001. ఫోన్: 08562-255434

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) వారి యొక్క అధీకృత అధికారిగా దిగువ తన దగ్గర నంతకంచాడుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 నందు చెప్పబడిన నిబంధనల మరియు అందరి సెక్షన్ 13(12)తో కలిసి సదువబడే విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8 క్రింద తమకు లభించిన అధికారములను వినియోగించుకొంటూ తన దగ్గర దెప్పబడిన ఋణగ్రహీత(లు) / కనుశాదారు(లు) దెబ్బింపబడిన బకాయి మొత్తములు తిరిగి దెబ్బింపబడినదిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేసియున్నారు అందుచేతనూ తెలియజేయడమైనది. అయినప్పటికీ మా నోటీసులు నందు చెప్పబడిన బకాయి మొత్తములను ఈ ఋణగ్రహీత(లు) / కనుశాదారు(లు) దెబ్బింపబడిన ఎడల ఈ దిగువ చెప్పబడిన ఆస్తులను నచదర పై వర్ణించు యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14తో కలిసి చదువబడే నిబంధన 8 క్రింద ఘాతికమగా స్వాధీనము చేసుకొనబడునాము.

లోన్ నెం. / ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీత పేరు	స్థిరాస్తి వివరములు	రిజర్వుధర (రూ.)	ధరావత్తు (రిజర్వు ధరలో 10%)	బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన)
711900002013 & 711900002875 శ్రీమతి కళ్యాణి నేత (ఋణగ్రహీత) & శ్రీ జాకుడ నేత (సహ-ఋణగ్రహీత) కడప ఏరియా ఆఫీస్ నంతరించినవలసిన నెం. : 7702819174	04-12-2014 తేదీగల నిక్షేపపు దస్తావేజు నెం. 5308/2014 ప్రకారము ఆస్తి: అంధ్రప్రదేశ్-516001, కడప జిల్లా, కడప అర్బన్ సబ్ జిల్లా, కడప మునిసిపల్ కార్పొరేషన్ పిరిధిలో, దిన్నపాకో బలరాజు, ముత్తరాసుపల్లి పరిధిలోనూడా, దోర్ నెం.5/33, కాల్పొరేషన్ దోర్ నెం. 40/33, యస్.నెం. 718/1 694/4 నందు 113.5 చ.గజాలు లేదా 94.00 చ.మీ. విస్తీర్ణమగల స్థలము స్థిరాస్తికి సంబంధించినది యానదన్న, దీనికి పశ్చిమం: ఖాళీ; రేగు: దక్షిణం: రోడ్డు నాయాబు మరియు ఇతరుల యొక్క ఆస్తి; వడమరం: బెం శేషగిరిరావు యొక్క ఆస్తి; ఉత్తరం: జగీ వెంకట లక్ష్మమ్మ యొక్క దోర్ నెం. 5/34 ఆస్తి.	రూ. 28,20,000/-	రూ. 2,82,000/-	Beneficiary Name: LIC Housing Finance Ltd Branch Name: AXIS BANK CENTRALIZED COLLECTION HUB Account Number: HFLESEVWKD02013, IFSC CODE: UTIBOCHO274, Property Id: SEVWKD02013
			ఎల్ ఎంపెండల మొత్తం రూ.10,000/-	

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://bankauctions.in
ఆస్తి తనిఖీ కొరకు తేది & సమయం	27.09.2024 ఉ॥ 10.00 గం॥ నుండి సా॥ 05.00 గం॥ మధ్యన
టెండరు / సీల్డ్ బిడ్ సమర్పించవలసిన వివరి తేది	15.10.2024 సా॥ 05.00 గం॥ లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	16.10.2024 ఉ॥ 11.00 గం॥ నుండి మ॥ 01.00 గం॥ వరకు

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పై చెప్పబడిన ఆస్తి / ఆస్తుల (SARFAESI చట్టం 2002 నందు నియమములు మరియు నిబంధనలు లోబడి మరియు తదుపరి చెప్పిన నియమములు మరియు నిబంధనలు కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఎల్.ఐ.హెచ్.ఎఫ్.ఎల్ వారు అనధికార విధానం ద్వారా పై చెప్పబడ్డ ఆస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" పాలసీకల పై కొనుగోలు చేయుటకు అర్హత గల బిడ్డర్ నుండి అర్హతను ఆహ్వానించుచున్నాము.

వేలం ద్వారా విక్రయము యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ చెప్పబడినవి

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ఫర్మిచర్ ఏమీలేని" పాలసీకల పై మాత్రమే ఇ-వేలం ని